అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
మంగళవారం 04, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :23 | పేజీలు :06

# పన్ను వసూళ్లపై కమిషనర్ సీరియస్

- పురోగతి ఆశాజనకంగా లేదన్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- రెవెన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం
- లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ


04


# లైంగిక దాడి

- నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష
- రూ.25 వేలు జరిమానా

02







- పొత్తులో భాగంగా సీపీఐకి ఒక్క సీటు ఇచ్చే అవకాశం
- వరంగల్ నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి పేరు !
- అవకాశం ఇవ్వాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి
- గతంలోనే రెండు ఎమ్మెల్సీ సీట్లపై కామ్రేడ్లకు కాంగ్రెస్ హామీ..

# ఎమ్మెల్సీ రేసులో

## శ్రీనివాసరావు, చాడా..!

### ఎమ్మెల్యే కోటాలో దక్కే ఛాన్స్ !

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీ వరకు కొనసాగనుంది. 11న పరిశీలన, 13న ఉపసంహరణ ఉంటుంది. ఈనెల 20న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రస్తుత బలబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్‌కు 4, బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్సీ సీటు దక్కే అవకాశం ఉంది. అయితే.. కాంగ్రెస్ మూడు సీట్లకే పరిమితమై నాలుగో సీటును సీపీఐకి కేటాయించే ఛాన్స్ ఉందన్న చర్చ సాగుతోంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో పార్టీ బృందం నిన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ కావడం ఈ వార్తకు మరింత బలం చేకూరింది. ఇవాళ ఢిల్లీలో మరికొందరు ఒకవేళ సీపీఐకి సీటు కేటాయిస్తే.. ఆ పదవి ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. ఎమ్మెల్సీ రేసులో వరంగల్ జిల్లాకు చెందిన చెందిన సీనియర్ నేత, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరికి ఎమ్మెల్సీ పదవి దక్కే ఛాన్స్ పార్టీలో ప్రచారం జరుగుతోంది. – అక్షరదర్బార్, వరంగల్

02



# సవాల్‌గా భూ సేకరణ

## మార్కెట్ రేటు కట్టివాలంటున్న భూనిర్వాసితులు

మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మార్గం మరింత సుగమమైంది. అన్ని అనుమతులు లభించినప్పటికీ, రేవంత్ సర్కార్ రూ. 205 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేరణ అడ్డంకిగా మారుతోంది. విమానాశ్రయం కోసం మిగిలిన 253 ఎకరాలు సేకరించడం అధికారులకు సవాల్‌గా మారింది. గాడిపల్లి రెవెన్యూ శివారు గంటూరుపల్లిలో 197 ఎకరాలు, నక్కలపల్లి 48 ఎకరాలు పోను మిగిలిన భూమిని సేకరించాల్సి ఉంది. అయితే రైతులకు నచ్చజెప్పి, వాళ్లకు పరిహారం ఇచ్చి, వాళ్ల నుంచి భూమి సేకరించడం ఆఫీసర్లకు పరీక్షగా మారింది. ఎయిర్‌పోర్టుకు తాము వ్యతిరేకం కాదని, కానీ, మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లిస్తేనే భూములిస్తామని రైతులు తేల్చి చెబుతుండటంతో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై తర్జనభర్జన పడుతున్నారు. నగరానికి ఆనుకున్న గ్రామాలు కావడంతో అక్కడ భూముల ధరలు ఆకాశానంటుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు డిమాండ్ చేస్తున్న మార్కెట్ ధర చెల్లించడం సాధ్యమేనా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- ఆ తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్
- వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న పట్టుదలతో ప్రభుత్వం
- ఇంకా సేకరించాల్సిన భూమి 253 ఎకరాలు
- ఇప్పటికే రూ. 205 కోట్లు మంజూరు
- అధికారులకు తలనొప్పిగా మామునూరు ఎయిర్‌పోర్టు
- ఆఫీసర్లను అడ్డుకున్న రైతులు.. నిలిచిన సర్వే..

05

# ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు బర్త్‌డే వేడుకలు



- మానసిక వికలాంగుల మధ్య కేకు కట్ చేసిన ఎమ్మెల్యే
- వృద్ధులకు అన్నం వడ్డించి పండ్లు పంపిణీ
- విషెస్ చెప్పిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

05



# డాగ్ స్క్వాడ్‌కు ఐదు జాగిలాలు

నేరస్తులను పట్టుకోవడంలో జాగిలాలు కీలకమన్న సీపీ ఝా

05

మంగళవారం
04.03.2025
www.aksharadarbar.com


అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రేసులో

# శ్రీనివాసరావు, చాడ

- ఎమ్మెల్యే కోటాలో దక్కే ఛాన్స్ !
- పొత్తులో భాగంగా సీపీఐకి ఒక్క సీటు ఇచ్చే అవకాశం
- వరంగల్ నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి పేరు !
- అవకాశం ఇవ్వాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి
- గతంలోనే రెండు ఎమ్మెల్సీ సీట్లపై కామ్రేడ్లకు కాంగ్రెస్ హామీ..


శ్రీనివాసరావు


చాడ వెంకటరెడ్డి

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీ వరకు కొనసాగనుంది. 11న పరిశీలన, 13న ఉపసంహరణ ఉంటుంది. ఈనెల 20న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రస్తుత బలబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్‌కు 4, బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్సీ సీటు దక్కే అవకాశం ఉంది. అయితే.. కాంగ్రెస్ మూడు సీట్లకే పరిమితమై నాలుగో సీటును సీపీఐకి కేటాయించే ఛాన్స్ ఉందన్న చర్చ సాగుతోంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో పార్టీ బృందం నిన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో భేటీ కావడం ఈ వార్తకు మరింత బలం చేకూరింది. ఇవాళ ఢిల్లీలో మరికొందరు ఒకవేళ సీపీఐకి సీటు కేటాయిస్తే.. ఆ పదవి ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. ఎమ్మెల్సీ రేసులో వరంగల్ జిల్లాకు చెందిన చెందిన సీనియర్ నేత, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరికి ఎమ్మెల్సీ పదవి దక్కే ఛాన్స్ పార్టీలో ప్రచారం జరుగుతోంది.

### ఇద్దరి మధ్య పోటీ!

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమకు రెండు అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కాంగ్రెస్ మాత్రం కేవలం కొత్తగూడెం అసెంబ్లీ సీటును మాత్రమే కాంగ్రెస్‌కు పొత్తుల్లో భాగంగా కేటాయించింది. అయితే.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ సీటును ఇస్తామని సీపీఐకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఇప్పుడు ఆ హామీని నెరవేర్చాలని సీపీఐ పట్టుబడుతోంది. ఈక్రమంలోనే సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పేరు నాయకత్వం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐఎస్ఎఫ్ కార్యకర్త స్థాయి నుంచి ఆలిండియా అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం శ్రీనివాస్‌రావుకు ఉంది. అదేవిధంగా సీపీఐ ఉమ్మడి వరంగల్ జిల్లాకు మూడు పర్యాయలు కార్యదర్శిగా పనిచేశారు. జిల్లాలో పార్టీ నిర్మాణానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. కేడర్‌కు పెద్ద దిక్కుగా ఉన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యావంతుడిగానూ పార్టీలో గుర్తింపు ఉంది. కూనంనేని తర్వాత రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కీలక పోస్టులో ఉన్నారు. మరోపక్క.. వరంగల్ లాంటి ఉద్యమ గడ్డ నుంచి పార్టీ నేతలకు పెద్దగా అవకాశాలు రావడం లేదన్న టాక్ ఉంది. ఈనేపథ్యంలో తక్కళ్లపల్లికి పదవి దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఎమ్మెల్సీ కోసం మరో సీనియర్ నేత, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్‌రెడ్డి కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా తనకే అవకాశం ఇవ్వాలని నాయకత్వానికి కోరినట్లు తెలిసింది. కాగా పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? సీపీఐలో ఎమ్మెల్సీ పదవి ఎవరిని వరిస్తుంది అనేది రెండు మూడు రోజుల్లో తేలిపోనుంది. ఐదు కన్నా ఒక్క నామినేషన్ ఎక్కువగా దాఖలైతే పోలింగ్ ఉంటుంది. లేకుంటే అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేసేందుకు సీఎం రేవంత్ ఈ రోజు ఢిల్లీ వెళ్లారు. హైకమాండ్ పెద్దలతో చర్చించి తుది జాబితాను ఖరారు చేయనున్నారు. అయితే.. కాంగ్రెస్ మూడు సీట్లకే పరిమితమై నాలుగో సీటును సీపీఐ లేదా ఎంఐఎంకు కేటాయించే ఛాన్స్ ఉందన్న చర్చ సాగుతోంది.

---

# నాడు వృథా అన్న చెక్ డ్యామే నేడు దిక్కయింది

- అభివృద్ధి పనులకు అవినీతిని అంటగట్టి బదనాం చేసిండ్రు..
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



అక్షర దర్బార్ మల్హర్ : భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెసోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం అడవి సోమన్‌పల్లి గ్రామంలో మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో నిర్మిస్తే దానిపై కాంగ్రెస్ నాయకులు రాద్దాంతం చేశారన్నారు. మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో నేడు భూగర్భజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయన్నారు. మంథని ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని, 15నెలల కాలాన్ని వృధా చేశారని ఆరోపించారు.

---

# బలోపేతంపై గురి

- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం
- కార్యాచరణ ప్రారంభించిన రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్
- మెదక్, మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమీక్ష



అక్షరదర్బార్, : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఆపార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యాచరణ మొదలుపెట్టారు. పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశాలకు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలోనే మంగళవారం మెదక్, మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించినట్లు సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్న వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై మీనాక్షి దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. రేపు కరీంనగర్, ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు, పార్టీ కేడర్‌తో మీనాక్షి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

### ఫ్లెక్సీలు, బ్యానర్లతో ఓట్లు రావు

తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్యకు వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేసిన సంగతి తెలిసిందే.

---

## లైంగిక దాడి నిందితుడికి

# 20 ఏళ్ల జైలు శిక్ష

- రూ.25 వేలుమ జరిమానా
- తీర్పు వెలువరించిన భూపాలపల్లి కోర్టు



అక్షరదర్బార్, మహముత్తారం: మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 25 వేల జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి నారాయణ బాబు తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య 2019లో ఈ మండలంలో ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడు. దీంతో అతనిపై లైంగిక దాడి, ఫోక్స్ చట్టం కింద అప్పట్లో మహముత్తారం పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓగా ఉన్న ఎస్సై బి రాము కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సీఐ శివప్రసాద్ నిందితున్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత సీఐ బి హథిరాం కొందరు సాక్షులను విచారించగా అప్పట్లో కాటారం డీఎస్పీగా పనిచేసిన ప్రస్తుత భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కేసు విచారణలో నిందితుడు అట్టెం మల్లయ్యపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి నారాయణబాబు మంగళవారం నిందితుడు మల్లయ్యకు 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసెనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిందితునికి శిక్ష విధించడంలో సమర్ధవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జునరావు, మహముత్తారం ఎస్సై పి మహేందర్ కుమార్, పీపీ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు పీసీలను అభినందించారు.

---

## బదిలీ అయిన

# 22 మంది క్వార్టర్స్ అద్దెకు

- 23 క్వార్టర్లలో ఉద్యోగుల కుటుంబ సభ్యుల నివాసం
- బదిలీ అయి ఖాళీ చేయని ఉద్యోగుల లెక్క తేల్చిన యజమాన్యం
- అక్షర దర్బార్ ఎఫెక్ట్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి నుంచి బదిలీ అయిన 22 మంది సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్స్ ను ఖాళీ చేయకుండా అద్దెకిచ్చేశారు. దీనిపై అక్షర దర్బార్ కథనాల నేపథ్యంలో క్వార్టర్స్ అప్పగించని ఉద్యోగుల లెక్కను సింగరేణి యజమాన్యం తేల్చింది. భూపాలపల్లి ఏరియాలో 62 మంది సింగరేణి ఉద్యోగులు బదిలీ అయిన వారు క్వార్టర్స్ ను ఖాళీ చేయలేదు. ఇందులో 23 క్వార్టర్లలో కేటాయించిన సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులే నివాసముంటున్నారు. 18 మంది సింగరేణి ఉద్యోగులు తోటి ఉద్యోగులకు అద్దెకు ఇవ్వగా, నలుగురు ప్రైవేటు వారికి అద్దెకు ఇచ్చారు. మరో 12 క్వార్టర్లకు తాళాలు వేసి ఉన్నాయని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.



## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, మల్హర్ : అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ అన్నారు.మంగళవారం మండలంలోని తాడిచెర్ల, అడ్వాలపల్లి, పెద్దతూండ్ల గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు యాదగిరి రావు, బాలాజీ నాయ క్, శంకర్ నాయక్, నార రమేష్, అడ్వాల రాజు, బానో త్ సమ్మయ్య, రాజేందర్, రాజు నాయక్, శ్రీధర్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న జీవీస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ గణేశ నవగ్రహ సహిత భక్తాంజనేయ స్వామి వారి దేవాలయ 14వ వార్షికోత్సవం, శ్రీ భూలక్ష్మీ మహాలక్ష్మీ సహిత గ్రామ శిల కనకదుర్గ దేవతల 10వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మెట్టుపల్లి గ్రామ అభివృద్ధి, ఆలయానికి తనవంతుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



## పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్,మహబూబాబాద్ : పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ.. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం ,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, ఏఆర్. డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్.ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

## గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలి

### జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు



అక్షర దర్బార్, ఆత్మకూర్ : ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు జరిగే విధంగా చూడాలని హనుమకొండ జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో శ్రీనివాస రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్స్ కి ప్రతివారం క్రమం తప్పకుండా నీళ్లు పట్టించాలని, వర్షాకాలం వరకు మొక్కలు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విమల, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీలు శ్రీధర్, రాము, టి ఏ లు సుధాకర్, శ్రీధర్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలను సాధిద్దాం

### ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి



అక్షర దర్బార్, నర్సంపేట : త్యాగాల పునాదులపై ఏర్పడిన ఎంసీపీఐ(యూ) పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, అమరుల ఆశయాల సాధనకు కంకణ బద్దులు కావాలని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకురాలు నాగెల్లి సాంబలక్ష్మి 4వ వర్ధంతి విగ్రహ ఆవిష్కరణ సభ పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... నర్సంపేటలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతానికి తిమ్మంపేట గ్రామం కేంద్రంగా అనేక కష్టాలు నష్టాలను భరిస్తూ పార్టీ అభివృద్ధికి నాగెల్లి సాంబలక్ష్మి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, కన్నం వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, కనకం సంధ్య, వంగల నాగసుధ నాగెల్లి కొమురయ్య, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, ఎల్లబోయిన రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంకర బోర్డులో దొంగల హల్ చల్

- అపరిచిత వ్యక్తుల సంచారం
- భయాందోళనల్లో స్థానిక ప్రజలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలోని 22వ వార్డు కంకర బోర్డులో ఎల్బీ స్కూల్ గల్లీ ఏరియాలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. అపరిచిత వ్యక్తుల సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. దీనిపై స్థానికులు మంగళవారం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ అజయ్ సారధి రెడ్డికి సమస్యను వివరించారు. స్పందించిన ఆయన ఎవరూ భయపడొద్దని, ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 9 నుండి 26 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి, డిఎస్పీ సంపత్ రావు, ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

## కంఠమహేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పూజలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగుడెంలో మంగళవారం గౌడ కులస్థుల ఆరాధ్య దేవం కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

## ‘సంక్రాంతికి వస్తున్నాం’ 50 రోజుల వేడుకలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా 50 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ముకుందా థియేటర్ లో తెలంగాణ ప్రచార కార్యదర్శి అంజి (వెంకి) ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వెంకటేష్ అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే

- వెంటనే పంట పొలాలకు సాగునీరందించాలి
- లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం
- ఎండిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్, ఎంసీపీఐయూ నాయకులు

అక్షర దర్బార్,కేసముద్రం : కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు పంటలు ఎండిపోయిన సందర్భాలు లేవని ఉప్పరపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం, ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. మంగళవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల్లోని వట్టివాగు పరిసర ప్రాంతాలలో ఎండిన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ



మాట్లాడుతున్న ఎంసీపీఐయూ నాయకులు

సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంట పొలాలకు వెంటనే సాగునీరు అందించాలన్నారు.లేకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.గతంలో కరంట్ పోకపోతే వార్త అని,ఇప్పుడు కరంట్ పోతే వార్త అని,గతంలో గంట కూడా కరంట్ పోలేదని, ఇప్పుడు ప్రతి అరగంటకు కరెంట్ పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సర కాలంలోనే రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించలేక పోతుందని విమర్శించారు.ఇప్పటికైనా సర్కారు స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు.లేకుంటే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య,బిఆర్ఎస్ నాయకులు సంకు శ్రీనివాస్ రెడ్డి,అంకిరెడ్డి యాకయ్య,గంట చిన్న వీరయ్య,ఎంసిపిఐయు నాయకులు బొల్లోజు రామ్మోహన చారి,కంచ భద్రయ్య,బట్టు వీరస్వామి,బుర్రి ఐలయ్య,బట్టు వెంకన్న,కంచ వీరయ్య,కంచ సుమలత,కెంచ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఝాన్సిరెడ్డి

## బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నిమ్మల లలిత మరణించగా, వారి కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. అనంతరం హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పులుగుజ్జు సోమ నరసయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఇంటర్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం..

- జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 9,317 మంది విద్యార్థులు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకుఅన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సీహెచ్. మదార్ గౌడ్ తెలిపారు. మార్చి 5 నుండి ఫస్టియర్, 6 నుండి సెకండియర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాల్లో ఫస్టియర్ జనరల్ 3196, ఒకేషనల్ 1199 మొత్తం 4395 మంది విద్యార్థులు. సెకండియర్ లో జనరల్ 3716, ఒకేషనల్ 1206 మొత్తం 4922 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పర్యవేక్షణకు జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 20 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 9240205555 ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 108 వినియోగంపై అవగాహన..

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి వినయ్ ఆధ్వర్యంలో ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలకు 108 అంబులెన్స్ వినియోగంపై భూపాలపల్లి జిల్లా 108 వాహనాల మేనేజర్ మెరుగు నరేశ్ యాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 108 అంబులెన్స్ ఏవిధంగా ఉపయోగించుకోవాలో దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. కార్యక్రమంలో108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,108 స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్,పైలట్ సంపత్ పాల్గొన్నారు.





## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మండలంలోని పర్వతగిరి హైస్కూల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎం మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, రవికుమార్, ప్రేమ్ కుమార్, ఉమారాణి, జై కృష్ణ పీడీ శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీలత పాల్గొన్నారు. కాగా, హెచ్ఎంగా వి.సంధ్య, డీఈవోగా బి.రాజ్ కుమార్, డిప్యూటీ డీఈఓగా. సౌమ్య, ఎంఈఓగా వైశాలి వ్యవహరించారు.

## పన్ను వసూళ్లపై కమిషనర్ సీరియస్

- పురోగతి ఆశాజనకంగా లేదన్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- రెవెన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం
- లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

అక్షరదర్బార్, వరంగల్: పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుకునే సమయంలో ఆర్ ఐలు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని వీడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుకునే సమయంలో ఆర్ ఐలు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరి కాదన్న కమిషనర్ ఇప్పటి వరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ ఐలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. పన్ను వసూళ్ల శాతంలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఆర్ ఓలు యూసూఫొద్దిన్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు

## తాడిచర్ల బొగ్గు బ్లాక్-2 ను సింగరేణికి అప్పగించాలి

- హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తాడిచెర్ల బొగ్గు బ్లాక్–2 ను సింగరేణి సంస్థకే అప్పగించాలని హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమి టీ ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ డిమాండ్ చే శారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం రోశయ్య తాడిచర్ల బొగ్గు బ్లాక్–2 ను సింగరేణి సంస్థకే అప్పగిస్తానని హామీ ఇచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. నాటి హామీని నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.

## జర్నలిస్ట్ రఘుకు మాజీ ఎంపీ కవిత పరామర్శ..

అక్షర దర్బార్, మహబూబాబాద్ : నమస్తే తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ రఘు ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ మాలోత్ కవిత బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మనోధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, మహబూబ్ పాషా, నల్లాని నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## డాగ్ స్క్వాడ్ కు ఐదు జాగిలాలు

- నేరస్తులను పట్టుకోవడంలో జాగిలాలు కీలకమన్న సీపీ ఝా

అక్షరదర్బార్, హనుమకొండ: నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్తగా వచ్చిన పోలీస్ జాగిలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. గత నెల 28న మొయినాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్ధమైనాయి. పేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు. వీటికి రానా, జానీ, డయానా, మాక్స్, కైరోగా నామకరణం చేశారు. నూతనంగా వచ్చిన ఈ జాగిలాలకు సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో పేలుడు పదార్థాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సీపీ సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్, వెంకన్న, సురేష్, దిలిప్‌లు పాల్గొన్నారు.



## మార్నేనిని సత్కరించిన ఎమ్మెల్యే, ఎంపీ

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును మంగళవారం హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య శాలువాతో సత్కరించారు. టీజీ క్యాబ్, డీసీసీబీ చైర్మన్ పదవి కాలాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించిన దరిమిలా ఎమ్మెల్యే, ఎంపీలు రవీందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.





సర్వేకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న రైతులు

# సవాల్‌గా భూసేకరణ

- మార్కెట్ రేటు కట్టివాలంటున్న భూనిర్వాసితులు
- ఆ తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్
- వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న పట్టుదలతో ప్రభుత్వం
- ఇంకా సేకరించాల్సిన భూమి 253 ఎకరాలు
- ఇప్పటికే రూ. 205 కోట్లు మంజూరు
- అధికారులకు తలనొప్పిగా మామునూరు ఎయిర్‌పోర్టు
- ఆఫీసర్లను అడ్డుకున్న రైతులు.. నిలిచిన సర్వే..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్‌కంగా భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మార్గం మరింత సుగమమైంది. అన్ని అనుమతులు లభించినప్పటికీ, రేవంత్ సర్కార్ రూ. 205 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేరణ అడ్డంకిగా మారుతోంది. విమానాశ్రయం కోసం మిగిలిన 253 ఎకరాలు సేకరించడం అధికారులకు సవాల్‌గా మారింది. గాడిపల్లి రెవెన్యూ శివారు గంటూరుపల్లిలో 197 ఎకరాలు, నక్కలపల్లి 48 ఎకరాలు పోను మిగిలిన భూమిని సేకరించాల్సి ఉంది. అయితే రైతులకు నచ్చజెప్పి, వాళ్లకు పరిహారం ఇచ్చి, వాళ్ల నుంచి భూమి సేకరించడం ఆఫీసర్లకు పరీక్షగా మారింది. ఎయిర్‌పోర్టుకు తాము వ్యతిరేకం కాదని, కానీ, మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లిస్తేనే భూములిస్తామని రైతులు తేల్చి చెబుతుండటంతో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై తర్జనభర్జన పడుతున్నారు. నగరానికి ఆనుకున్న గ్రామాలు కావడంతో అక్కడ భూముల ధరలు ఆకాశానంటుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు డిమాండ్ చేస్తున్న మార్కెట్ ధర చెల్లించడం సాధ్యమేనా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### ఎయిర్ పోర్టు వద్ద ఉద్రిక్తత..

ఎయిర్‌పోర్టుకు అన్ని అనుమతులు లభించడంతో భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈరోజు భూసేకరణ సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వరరావుతోపాటు అధికారులు అక్కడికి వెళ్లగా.. రైతులు, మహిళలు పెద్దఎత్తున అక్కడకు తరలివచ్చి సర్వేను అడ్డుకున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని, తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు మార్కెట్ ప్రకారాం ధర చెల్లించాలని, గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్‌లో సంప్రదింపులు జరుపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిపివేశారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది.

### మేము వ్యతిరేకం కాదు.. కానీ : రైతులు

ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోదయోగ్యమైన భూములు ఇస్తామని గతంలో మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. మరోపక్క పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లిస్తామని చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసివేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు బర్త్ డే

- మానసిక దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే
- వృద్ధులకు పండ్లు పంపిణీ
- విషెస్ చెప్పిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

అక్షరదర్బార్, హనుమకొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగులు, ప్రశాంత్ నగర్ లోని సహృదయ వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. మొదట మల్లికాంబ మనోవికాస కేంద్రంలో చిన్నారుల మధ్య ఎమ్మెల్యే నాగరాజు కేకు కట్ చేశారు. మానసిక వికలాంగుల పిల్లల డ్యాన్స్ ప్రోగ్రాం తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలను చేసుకోవటం తన పూర్వజన్మ సుకృతంగా, తల్లిదండ్రుల అదృష్టంగా భావిస్తున్నట్లు భావోద్వేగంతో ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన పుట్టినరోజు కానుకగా చిన్నారులకు భోజనం వడ్డించారు. అనంతరం ప్రశాంత్ నగర్ లోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. వృద్ధులకు అన్నం వడ్డించి పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాప్యంలో ఉన్న వృద్ధుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తన తల్లిదండ్రుల మధ్యలో చేసుకున్నట్లు ఉందని నాగరాజు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాగరాజు బర్త్ డే ను పురస్కరించుకొని హనుమకొండ సుబేదారిలోని ఆయన నివాసం వద్దకు చేరుకున్న వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తదితరులు ఎమ్మెల్యే నాగరాజును కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు.



దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

నా మనవి ఏమనగా నా పేరు ఓదెల నాని s/o రాజుగా ఆధార్ నెంబర్: 5774 3621 0372 లో నమోదు అయింది. కానీ నా పేరును ఓదెల నిఖిల్ s/o రాజుగా మార్చుకొను విషయం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.
ఇట్లు
ఓదెల నిఖిల్ s/o రాజు
H.no: 4-11
గ్రా: నీరుకుల్లా
మండలం: ఆత్మకూరు
జిల్లా: హనుమకొండ

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915

మంగళవారం
04.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ఆవాసం కోసమే హద్దులా..?

- కాటారం, మహదేవపూర్ అడవిని చుట్టేస్తున్న పులి
- పులి పాద ముద్రలు సేకరిస్తున్న అధికారులు
- తాజాగా గుండ్రాత్ పల్లి అటవీ ప్రాంతంలో తిరుగుతున్నట్లుగా నిర్ధారణ
- అప్రమత్తతపై అవగాహన కల్పించని అటవీశాఖ అధికారులు
- భయాందోళనలో రెండు మండలాల ప్రజలు
- పులి గురించి మరిన్ని ఆసక్తికర అంశాలు తెలుసుకుందాం

అక్షర దర్బార్, కాటారంః కాటారం, మహదేవపూర్లో మండలాల రేంజ్ అటవీ ప్రాంతాల్లో గత 22 రోజులుగా పులి కలియ తిరుగుతూ సమీప గ్రామాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది.తన రూటును ఎప్పటికప్పుడూ మార్చుకుంటూ అటవీ అధికారులను ముప్పు తిప్పలు పెడుతూ సంచరిస్తోంది. ఒక చోట నుండి మరో చోటుకి తన ఆవాసాన్ని మార్చుతూ ఛాలెంజ్ విసురుతోంది. తనకు అనువైన ప్రదేశం కావాలన్నట్లుగా అడవిని చుట్టేస్తోంది. తిరిగిన ప్రదేశాల్లోనే మరలా తిరుగుతూ అటవీశాఖ అధికారులను పరుగులు పెట్టిస్తుండగా ఆవాసం కోసమే పులి హద్దులు ఏర్పాటు చేసుకుంటుందా అనే అనుమానాల వ్యక్తమవుతున్నాయి. ఇటీవల 'అక్షరదర్బార్' పత్రికలో "ఆవాసం కోసమే ఆరాటం" అనే శీర్షిక ప్రచురితమవగా ఆ ప్రచురణకు అద్దం పట్టేలా  పులి తన ఆవాసాన్ని హద్దుగా ఏర్పాటు చేసుకునేందుకే తిరుగుతున్నట్లుగా సంకేతాలు వ్యక్తమవుతున్నాయి.

## ఈ ప్రాంతంలో పుష్టిగా ఆహారం

కాటారం, మహదేవపూర్ మండలాలు దట్టమైన అటవీప్రాంతంగా విరాజిల్లుతున్నది.చుట్టూ గోదావరి పరివాహక ప్రాంతాలుండగా అడవుల్లో వాగులు వంకలతో పాటు దట్టమైన పొదలు ఉన్నాయి. ఈ అటవీ ప్రాంతంలో జింకలు, దుప్పులు, కొండ గొర్రె, అడవి పందులు లాంటి జంతువులు ఎక్కువగా జీవిస్తూ ఉంటాయి. అయితే పులికి తన ఇష్టానికి అనుగుణంగా ఉండాల్సిన ప్రదేశం, తినాల్సిన ఆహారం, తాగాల్సిన నీరు ఈ ప్రాంతంలో మెండుగా ఉండడంతో పులి తన స్థావరానికి అనువైన ప్రదేశంగా భావిస్తోందా అనే అనుమానాలు లేకపోలేదు.

## పగ్ మార్క్స్, స్ట్రైబ్స్ అంటే..?

పగ్ మార్క్స్ అంటే పులి పాదముద్రలు. పులి యొక్క పాద ముద్రలతో పులి యొక్క వయస్సును నిర్ధారిస్తారు.స్ట్రైబ్స్ అంటే పులిచారలు. ఏ రెండు పులుల యొక్క చారలు ఒకే విధంగా ఉండవు. మనిషికి ఫింగర్ ప్రింట్స్ ఎలాగో పులికి చారలు అలాగా ఉంటాయి. ప్రపంచంలో ఒక పులి పై ఉన్న చారలు మరొక పులి పై ఉండవు. అధికారులు ఇన్ఫ్రారెడ్ (పరారుణ) కెమెరాలతో పులి కదలికలను బంధించి పులి చారలను విశ్లేషించి పులులకు పేర్లు, కోడ్స్ ఇస్తూ ఉంటారు.

## ఏ పులి మనుషులపై దాడి చేస్తుంది ..?

సాధారణంగా పులుల ఆహారపు అలవాట్లలో మనిషి లేదు కాబట్టి అవి మనుషుల మీద దాడి చేయవు. వృద్ధాప్యంలో ఉన్నప్పుడు లేదా అంగవైకల్యం చెందిన పులులు జంతువులను వేటాడే సామర్థ్యం కోల్పోయినప్పుడు మాత్రమే మనుషులపై దాడి చేస్తాయే తప్పా అంతకుమించి పులులు మనుషుల మీద దాడులు చేసిన దాఖలాలైతే లేవు .అయితే కొన్ని అనుకోని సందర్భాలలో ఆకస్మికంగా ఎదురుపడినప్పుడు మాత్రమే దాడులు చేసే అవకాశం ఉంటుంది.ఒక వేళ పులి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మనషులపై దాడి చేస్తూ చంపి తింటున్నట్లయితే ఆ పులిని (మ్యాన్ ఈటర్)గా గుర్తించి 1973 టైగర్ యాక్ట్ ప్రకారం చంపే అధికారం అటవీ శాఖ అధికారులకు ఇవ్వబడింది.

## అప్రమత్తంపై అలసత్వమేలా...?

కాటారం, మహదేవపూర్ మండలాల అటవీ ప్రాంతంలోకి కాపర్లు తమ జంతువులను మేత కోసం తీసుకెళ్తుంటారు.ముఖ్యంగా ఆవులు, బర్రెలు,గొర్ల, మేక కాపర్లు అడవిని జల్లెడ పడుతూ పొదల్లోకి తీసుకెళ్లి మరీ మేత మేపిస్తుంటారు. అంతే కాకుండా మహాదేవపూర్ అటవీ శివారు ప్రాంతంలో పట్టు పురుగుల పెంపకం ఉండగా కూలీలు సైతం అడవిలోకి వెళ్తుంటారు. అయితే వీరిని అప్రమత్తం చేయాల్సిన అటవీ శాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.పులి సంచార కదలికలను ఎప్పటికప్పుడు తెలుపుతూ కాపర్లు, కూలీలను అప్రమత్తం చేయాల్సింది ఉండగా అవేం తమకు పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. రెండు మండలాల్లో అటవీ ప్రాంతానికి దగ్గరగా గ్రామాలు ఉంటాయని ప్రాణ నష్టం జరగక ముందే పులి కదలికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

### హద్దులు ఎందుకు ఏర్పాటు చేసుకుంటది..?

పులి అనేది ఏకాంత జీవి. సింహంలా అది గుంపుతో వచ్చి వేటాడదు. పులి ఒంటరిగానే వేటాడుతుంది. ఒంటరిగానే జీవిస్తుంది. మేటింగ్ (సంభోగ ) సమయంలో మాత్రమే ఆడ పులి మగ పులి కలుస్తాయి. తర్వాత అవి విడిపోయి ఒంటరిగానే జీవిస్తాయి. ఒక పులి తన స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని ఇతర పులులు తన ప్రాదేశిక ప్రాంతంలోకి రాకుండా తన స్థావర సంకేతాన్ని తెలియచేయుట కోసం హద్దులను నిర్ణయిస్తుంది. ఈ హద్దులను పులి తన మూత్రము, పాదముద్రలతో ఏర్పాటు చేసుకుంటుంది. దీనిలో భాగంగానే కాటారం అడవుల్లోకి ప్రవేశించిన పులి వీరాపూర్, గుండ్రాత్ పల్లి ,అన్నారం, పలుగుల, మద్దులపల్లి, బీరసాగర్, నస్తూరుపల్లి, రాపెల్లికోట ప్రాంతాలలో కలియ తిరుగుతూ తన హద్దులను ఏర్పాటు చేసుకుందా అనే అనుమానం కలుగుతుంది.

# హత్య కేసులో రెజ్లర్ సుశీల్ కు ఊరట

- రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ హైకోర్టు
- రూ.50 వేల బాండ్, ఇద్దరి పూచీకత్తులో బెయిల్

అక్షర దర్బార్, ఢిల్లీ: హత్యకేసులో అరెస్టయిన భారత స్టార్ రెజ్లర్ సుశీల్ కుమా  కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్కింది. జూనియర్ రెజ్లర్ సాగర్ ధన్‌కర్ హత్య కేసులో సుశీల్ కుమార్‌కు రెగ్యులర్ బెయిల్ దక్కింది. రూ.50 వేల బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది. కాగా.. జూనియర్ రెజ్లర్ సాగర్ ధన్‌కర్ 2021లో హత్యకు గురయ్యాడు. కాగా ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియం వద్ద 2021 మే 4న సాగర్‌తోపాటు అతని స్నేహితులు సోను, అమిత్ కుమార్‌లపై సుశీల్ కుమార్, అతని స్నేహితులు దాడి చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో, హత్య కేసులో మొత్తం 18 మంది నిందితులుగా ఉన్నారు. వారిలో సుశీల్ కుమార్ కూడా ఒకరిగా ఉన్నాడు. సుశీల్ కుమార్, అతని స్నేహితుల పైన హత్య కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ పోలీసులు 170 పేజీల చార్జిషీట్‌లో సుశీల్ కుమార్ ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

# రేపటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

- ఈనెల 25 వరకు నిర్వహణ
- 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- సెంటర్ల వద్ద 144 సెక్షన్ ..

అక్షరదర్బార్, వరంగల్ : ఇంటర్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 5 నుంచి ఫస్ట్ ఇయర్, 6వ తేదీ నుంచి సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు. హన్మకొండ జిల్లాలో విద్యార్థులు మొత్తం 39, 980 మంది కాగా 55 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశారు. 55 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు విధులు నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 12, 321 మంది పరీక్షలు రాయనుండగా 26 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు కొనసాగనున్నాయి. కాగా ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా సెంటర్‌లోకి అనుమతించనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు.

## వాటికి అనుమతిలేదు : సీపీ

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో రేపటి నుండి ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. గుంపులు ఉండడం, ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయన్నారు. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

